
Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(3), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in


# అమానవీయతపై "అలజడి" శర సంధానం


ఆళ్ళ సుబ్బారెడ్డి, పరిశోధక విద్యార్థి,
తెలుగు శాఖ విభాగం, ఆచార్య నాగార్జున
విశ్వవిద్యాలయం, గుంటూరు


ప్రకాశం జిల్లా వచన కవితా సరస్వతి కిరీటంలో కలికి తురాయి బాలకృష్ణారెడ్డి గారు. ప్రకాశం జిల్లాలో ప్రస్తుతం నవ్య వాస్తవికతతో కూడిన వచన కవిత్వాన్ని అనుభూతుల్ని, అక్షరీకరిస్తూ జీవితాన్నే కవిత్వంగా మలచి, వచన, గేయ రుబాయిలు ప్రక్రియలలో తనదైన ముద్ర కలిగిన మేటి కవులలో కోరిశెపాటి బాలకృష్ణారెడ్డి గారు ఒకరు మహాకవి ఎర్రన ప్రభవించిన గుడ్లూరులో జన్మించిన వీరు వృత్తి రీత్యా న్యాయమూర్తులు. ప్రవృత్తి రీత్యా కవి, రచయిత, విశేషించి ఒక పరిపూర్ణ మానవతావాది. వీరి లేఖిని నుండి 8 కవితా సంపుటాలు, 2 రుబాయిలు ప్రక్రియలకు చెందిన కవితా సంపుటాలు, ఒక స్మృతి కావ్యం, కొన్ని మధుర గీతాలు వచ్చాయి.

బాలకృష్ణారెడ్డి గారు ప్రచురించిన కావ్యాలన్నింటిలోనూ మానవతకు, మమతకు సమతకు పెద్ద పీట వేస్తారు. ఆ మార్గంలో పయనించి చేసిన మనవీయ రచనే "అలజడి".

**నేటి కవిత్వం :**

నేటి కవితలో సమాజం కోరేది మోక్షం కాదు సకల బాధల నుండి విమోచనాన్ని ఆకాంక్షిస్తుంది. నేటి కవితా వస్తువులు కొండలు, నదులు, ప్రకృతి కాదు. మానవునిలో ఇంకిపోయిన మానవత్వం, సమాజంలో అసహజంగా తలెత్తుతున్న పైశాచికత్వంపై పోరాటం, మృగ్యమై పోతున్న నైతిక విలువల పునః ప్రతిష్ఠాపనం. మనిషిలోని అమానుషత్వాన్ని ఆమానవీయతను, అరాచకత్వాన్ని చూచిన కవి హృదయం తట్టుకోలేక అలజడి పాలైంది.

**(1) జీవిత సార్థక్యం :**

మానవ జీవిత సార్థక్యాన్ని గురించి వ్యాఖ్యానిస్తూ బాలకృష్ణారెడ్డి గారు తన "జీవితం–ప్రేమ–అనుబంధం" అనే కవితలో ఇలా అంటారు.

"ఎంత అందమైనదో ఈ దేహం
కుసుమ కోమలాల సందోహం
బ్రతుకు మూన్నాళ్ళ ముచ్చటే
ఎందుకు నీలో దావానలం"

అనేక జన్మల పుణ్య పరిపాకం వల్ల మానవ జన్మ లభిస్తుంది. దానిని సార్థకం చేసుకోవడమే మానవ లక్ష్యం.

ఈ లక్ష్యాన్ని మానవుడు చేరుకునే లోపు జీవితంలో బాల్యం, యవ్వనం, వృద్ధాప్యం, అడపా దడపా రోగాలు, అనుక్షణం మృత్యువు వెంటాడుతూ ఉంటాయి. కానీ మానవుడు వాటిని విస్మరించి అనుక్షణం ధనం కోసం, కీర్తి కోసం, ఆస్తులు, అంతస్దుల కోసం వెంపర్లాడటం తగదని కవిత్వంలోని అంతర్లీన సారాంశం.

**(2) అహంకారం అనర్థదాయకం :**

మానవుని ప్రేమించడమన్నది అతి సాధారణమైన జీవిత సూత్రం. ఇతరులను ప్రేమించడం వల్ల మానవునికి నిరవధికానందం సిద్ధిస్తుంది. ఒకరికి ఇచ్చే ప్రేమ మళ్ళీ మనకు ప్రేమను కొని తెస్తుంది. మనిషిలో తలెత్తే అహంకారంపై అక్షర శర సంధానం చేశారు బాలకృష్ణారెడ్డి గారు.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(3), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

ఎందరో జీవితాన్ని మరచిపోయిన వాళ్ళు
అంతులేని అహంకారంతో విర్రవీగే వాళ్ళు
ఎవరున్నారు? ఎక్కడున్నారు కనిపించరేం
తమతో తాము తీరిగ్గా మాట్లాడుకేవాళ్ళు

మనకు కలిగే అన్ని అనర్థాలకు పునాది అహంకారమే. "నేను" అనే అహంకార మేఘాన్ని తొలగించగలిగితే మనలో ఉన్న జ్ఞానం అనే సూర్యుడు ప్రకాశిస్తాడు.

అహంకారం వల్ల వచ్చే అనర్థాల్ని ఎన్నో శాస్త్రాలు విశదీకరించినా ఎంతమంది మహాత్ములు బోధించినా అవన్నీ ఇతరులకు అన్వయిస్తామే కానీ మనకు వర్తిస్తాయని ఎన్నడూ ఊహించం.

బాలకృష్ణారెడ్డి ప్రతి రచనలోనూ మనిషినీ, మానవత్వాన్ని తలపోస్తారు అనడానికి పై పంక్తులే సాక్ష్యం.

## (3) సంస్కారం అవసరం :

మన పిల్లలకు అందించవలసినవి తరతరాలకు తరగని ఆస్తి పాస్తులు, ధన రాశులు, చదువు మాత్రమే కాదు. మన పూర్వులు తరాలు తరతరాలుగా నిలబెడుతూ వచ్చిన అత్యంత శ్రేష్ఠమైన మన సంస్కృతీ సాంప్రదాయాలు. ఇదే విషయాన్ని వ్యక్తీకరిస్తూ బాలకృష్ణారెడ్డి గారు.

చదువొక్కటే కాదు మంచి సంస్కారం నేర్పండి
సంపద ఒక్కటే కాదు సమభావం నేర్పండి
అవసాన వేళ మీరు అనాథలై పోకుండా
ఉగ్గుపాల నుండి మమతానురాగాలు నేర్పండి

అంటారు. సమాజ సేవలో మనమూ భాగం పంచుకోవాలంటే మన వంతు సేవగా ఏమైనా చేయాలంటే ప్రత్యేకంగా ఏ త్యాగం చేయనక్కరలేదు. మన వ్యక్తిగత బాధ్యతలను, కర్తవ్యాలను వదులు కోనక్కరలేదు. ఆ ధర్మాలను పాటిస్తూనే ఆ బాధ్యతలను నిర్వహిస్తూనే మన పిల్లలను ఉత్తమ గుణ సంపన్నులుగా తీర్చి దిద్దితే చాలు అని నేటి తరానికి, యువతకు దిశా నిర్దేశం చేస్తారు.

## (4) ధన వ్యామోహం తగదు :

దేహాన్ని భోగాలకే పరిమితం చేసి పాపాల పుట్టగా మార్చేస్తే అది మన పురోగతికి ప్రతి బంధక మవుతుందంటారు బాలకృష్ణారెడ్డి గారు.

"ధనం మోజులో పడిన నీ బ్రతుకంతా ఛిద్రం
జీవితమంతా వెంటాడుతుంది ఎనలేని దరిద్రం
లేచిందగ్గర నుంచి ఆ బురదలో కూరుకుపోతే
నిన్ను కాపాడే గుండెకు వుంటుందో లేదో భద్రం"

ఈ రోజుల్లో భోగ భాగ్యాల వ్యామోహంలో ఆధునిక మానవుడి బతుకు బానిసలకన్నా హీనంగా మారిపోయింది. అవసరాల పేరుతో అతిగా ఆర్జించి, అడ్డదారులు తొక్కుతూ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేస్తే వచ్చే తీవ్ర పరిణామాల్ని గూర్చి పై కవితలో హెచ్చరించారు.

Cover Page
INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(3), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

(5) పర్యావరణ హితం :

మన హిందూ ఆచార వ్యవహారాలను జాగ్రత్తగా గమనిస్తే ప్రకృతిని ఆరాధించడం ప్రధానంగా కనిపిస్తుంది. సమస్త వృక్ష, జీవరాశినీ పూజించడం ఎదురవుతుంది అనాది కాలం నుండి. మొక్కలనూ, వృక్షాలనూ పవిత్రంగా చూడటం భారతీయుల అలవాటు. అయితే ఇదేదో అనాగరికమని అనుకోవడానికి వీల్లేదు.

భారతీయ సంస్కృతిలోని సున్నితత్వానికీ, ముందు చూపునకూ ఇది ప్రతీక. కానీ నేటి ఆధునిక మానవుడు నాగరికత పేరుతో చెట్లను నరుకుతూ ప్రకృతిని జయించాననీ తలచడం తాను కూర్చొన్న చెట్టు కొమ్మను తనే నరుక్కోవడమంత అవివేకం అని బాలకృష్ణారెడ్డి గారి అభిప్రాయం.

చెట్లను కల్ప వృక్షాలకు మారుగా ఉటంకిస్తూ బాలకృష్ణారెడ్డి గారు

"చెట్టు చేమ చెరువు చిన్న దొరువు
ఉన్న ప్రతి ఊరు ఒక కల్ప తరువు
ఎన్ని ప్రళయాలు విలయాలొచ్చినా
ఆ ఊరికి రానే రాదు ఎటువంటి కరువు" అంటారు.

పర్యావరణరీత్యా చూచినా, వృక్షాలను ఎంత ఎక్కువగా పెంచితే అంతటి ప్రయోజనం. వానలు బాగా కురవాలన్నా, మండు వేసవిలో సైతం చల్లగాలితో సేద తీరాలన్నా, చెట్ల పెంపకమే శరణ్యం. వృక్షాలు లేకపోతే వాతావరణం కలుషిత మవుతుంది. భూగోళం ఎడారి అయిపోతుంది. పర్యావరణ హితం లేని నాగరికతాభివృద్ధి రాబోయే తరాలకు ప్రమాదకారి అని తన కవిత్వం ద్వారా నొక్కి వక్కాణించారు.

(6) అవినీతి అంతం–మన పంతం :

బాలకృష్ణారెడ్డి గారు తన కవితలో అవినీతిని నిశితంగా గర్హించారు.

జాతి జాతకాన్ని
మహా పాతకంగా మారుస్తున్నారు
నీతిని నిలువు లోతు గోతి తీసి
పాతి పెడుతూనే ఉన్నారు.

నిజాయితీ మనిషి వ్యక్తిత్వానికి పునాది. నిప్పు వేడిగా ఉండడం దాని గుణం. వేడిమి లేనప్పుడు ఆ నిప్పుకి అస్తిత్వమే లేదు. నిజాయితీ మనిషి సహజ స్వభావం. అది లేనప్పుడు మానవత్వమే నశిస్తుంది. మనం ప్రపంచాన్ని మోసం చేయడానికి వెనుకాడం. కానీ, ఎవరైనా మనల్ని మోసం చేస్తే చాలా బాధపడతాం. నిజాయితీగా ఉంటే సమాజంలో బ్రతకడం కష్టమనీ, పైగా నేను ఒక్కణ్ణే నిజాయితీ పరుడినై ఏం చెయ్యగలననీ, ఇలాంటి ద్వంద్వ భావాలకు మనం స్వస్తి పలకాలి. మనం మానవతా వాదులమైతే, మనమే ముందుగా నిజాయితీగా ఉండడం మొదలు పెట్టాలి. జాతి అభివృద్ధికి పెను అవరోధంగా మారిన అవినీతి భూతాన్ని అంతం చేసినప్పుడే మనకు నిజమైన ప్రగతి అని బాలకృష్ణారెడ్డి కవిత్వ భావనగా చెప్పవచ్చు.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(3), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

(7) ధన్య జీవులు :

క్రాంత దర్శి అయిన బాలకృష్ణారెడ్డి మనిషి జీవిత ధన్యత్వాన్ని తలపోస్తారు.

ఎవరు నిర్మలంగా నిస్వార్థంగా జీవిస్తారో
అతని మాట శిరోధార్యం
జీవితం గిర గిర తిరిగే బొంగరం, బ్రతుకు క్షణ భంగురం
నలుగురికి ఆదర్శంగా నిలిచిన ఆ మనిషికి జీవితమే మహా కావ్యం.

దేహము యొక్క అశాశ్వ తత్వాన్ని గురించి విదురుడు తన అన్న అయిన ధృతరాష్ట్రునికి ప్రత్యక్షంగా పరోక్షంగా మనకు కొన్ని సూచనలిస్తూ అంటాడు. ఎవరు ఈ దేహం నిత్యం కాదన్న సత్యం తెలుసుకొని దేహం మీద వ్యామోహం తెంచుకొని యోగ్యమైన వైరాగ్య మార్గంలో ఉత్సాహంగా ముందడుగు వేస్తాడో అతడు మోక్ష లక్ష్మిని కైవసం చేసుకోగలడని స్పష్టం చేస్తాడు.

బాలకృష్ణారెడ్డి గారు త్యాగ శీలురే. ధీరులుగా ఉండి రేపటి జాతిని ఆదర్శ పథంలో నడిపించ గలరని, దేహంపై మనం ధ్యాస తగ్గించుకుంటే ముక్తి కన్నా ముందు మనం ప్రశాంతంగా ఉండగలమని తన కవిత్వం ద్వారా భవిష్య దర్శనం చేస్తారు.

ముగింపు :

దురదృష్టవశాత్తూ నేడు ప్రపంచమంతా మృగ లక్షణమే రాజ్య మేలుతుంది. విలాసాన్ని అవసరాలుగా భ్రమిస్తూ కాసులు కూడ బెట్టుకొనే యావలో పక్కవారి గురించి పట్టించుకోవాలనే స్పృహనే కోల్పోయాం. మేధస్సు ఆకాశాన్ని తాకింది. మనస్సు పాతాళానికి కుంగింది. దిగజారిన మానవ విలువల సమాజంలో సమతా, మమతా, మానవతలను పునః ప్రతిష్టించడమే బాలకృష్ణారెడ్డి గారి “అలజడి” కావ్య సందేశంగా చెప్పవచ్చు.

ఆధార గ్రంథములు :

1. శ్రీ మదాంధ్ర మహా భారతం సవ్యాఖ్యాన సంపుటాలు – తి.తి.దే ప్రచురణ
2. అమృతం కురిసిన రాత్రి – శ్రీ దేవరకొండ బాల గంగాధర తిలక్.
3. ఆధునిక ఆంధ్ర కవిత్వం–సంప్రదాయములు–ప్రయోగములు – డా॥సి. నారాయణరెడ్డి